# మెరుగైన వైద్య సేవలు అందించాలి

- వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలి
- వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య
- కరీమాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిశీలన
- గొర్రెకుంటలో రైస్ మిల్లుల తనిఖీ
- సీఎంఆర్ ఇవ్వని మిల్లర్లపై ఆగ్రహం
- యాజమాన్యాలకు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని అధికారులకు ఆదేశం

కరీమాబాద్, జూలై 22 : పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పని చేయాలని కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. శనివారం కరీమాబాద్‌లోని ప్రభుత్వ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం-ఎస్ఆర్ఆర్‌తోట సెంటర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలన్నారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలకు వ్యాధులపై అవగాహన కల్పించాలచి, ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వసతులు ఉండేలా చూసుకోవాలన్నారు. వైద్య పరికరాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆరోగ్య కేంద్రంలో అందుతున్న వైద్యంపై రోగులను అడిగి తెలుసుకున్నారు. డీఎంహెచ్‌వో వెంకటరమణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### గొర్రెకుంటలో రైస్ మిల్లుల తనిఖీ..

గీసుగొండ: సీఎంఆర్ రైస్ సరఫరాపై మిల్లర్లు వహిస్తున్న నిర్లక్ష్యంపై కలెక్టర్ ప్రావీణ్య సీరియస్ అయ్యారు. గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ గొర్రెకుంట పూర్ణసాయి, వాసంతి రైస్ మిల్లులను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రెండు మిల్లర్లు సీఎంఆర్‌కు రైస్ సరఫరా ఎందుకు చేయడం లేదని కలెక్టర్ వారిని ప్రశ్నించారు. రెండు మిల్లు యాజమాన్యాలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ సివిల్ సప్లయ్ డీఎంకు ప్రసాద్‌ను ఆదేశించారు. వారం రోజుల్లో మిల్లర్లు సీఎంఆర్‌కు రైస్ సరఫరా చేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మిల్లర్లు నడుచుకోవాలని వివరించారు. సివిల్ సప్లయ్ అధికారులు సీఎంఆర్‌కు రైస్ సరఫరా చేస్తున్న మిల్లులపై పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లర్లకు పంపిణీ చేసిన వడ్ల మిల్లులో ఉన్నాయో లేదో అధికారులు పరిశీలించాలన్నారు. ప్రతి మిల్లును అధికారులు తనిఖీ చేయాలన్నారు. బియ్యం పరఫరా విషయంలో నిర్లక్ష్యంగా ఉండొద్దన్నారు. అ నంతరం గొర్రెకుంట శివారులోని హౌసింగ్ బోర్డు కాలనీలో రేషన్ దుకాణాన్ని తనిఖీ చేశారు. షాపు లో స్టాక్ వివరాలను డీలర్ కామగోని రవిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయ్ డీఎం ప్రసాద్, అసిస్టెంట్ సవిల్ సప్లయ్ అధికారి విక్రమ్, గీసుగొండ తహసీల్దార్ విశ్వనారాయణ పాల్గొన్నారు..



గీసుగొండ : గొర్రెకుంట పూర్ణసాయి రైస్ మిల్లును తనిఖీ చేస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

### పక్కా ప్రణాళికతో 'హరితహారం'

ఖిలావరంగల్: హరితహారం లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు అన్ని శాఖల అధికారులు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారని కలెక్టర్ పీ ప్రావీణ్య అన్నారు. నిజామాబాద్ కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు ఇచ్చిన గ్రీన్ ఇండియా చాలెంజ్‌లో భాగంగా శనివారం వరంగల్ కలెక్టరేట్‌లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో 25,25,150 మొక్కలు నాటేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో వివిధ శాఖల ద్వారా 12,43,170 మొక్కలు నాటామని చెప్పారు. 12 ఫారెస్ట్ నర్సరీలు, 323 గ్రామపంచాయతీ నర్సరీల్లో 43, 96, 265 మొక్కలను పెంచినట్లు తెలిపారు. ఈ సీజన్‌తో పాటు వచ్చే సీజన్‌కు సరిపడా మొక్కలు అందుబాటులో ఉన్నాయన్నారు. వానకాలం పూర్తయ్యే లోపు లక్ష్యానికి అనుగుణంగా మొక్కలను నాటడం పూర్తి అవుతందన్నారు. అదనపు కలెక్టర్ అశ్వినితానాజీ వాకాడే, డీఆర్డీవో పీడీ సంపత్‌రావు, ఆర్డీవో వాసుచంద్ర తదితరులు పాల్గన్నారు.



అలంకరణలో అమ్మవారు

### ఆలయంలో ప్రత్యేక పూజలు

కాశీబుగ్గ, జూలై 22: నగరంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం శ్రీ ఆండాళ్ తిరు నక్షత్ర మహోత్సవం వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఓడి బియ్యం పోశారు. అర్చకులు పూజలు చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా నా క్లయింటు M/s. Shriram Finance Ltd., Warangal-1 Branch వారు ఇచ్చిన బొగొట్టు ప్రకారం యావన్మందికి తెలుపునది ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్తి రిజిస్ట్రార్ తనఖా చేయించుకొని, శ్రీ/శ్రీమతి ADIGOPPULA OMPRAKASH, S/o. RAJAMOGILI గారికి ఋణము ఇచ్చుటకు నిర్ణయించుకోన్నాము. కావున సదరు వ్యవహారముకు సంబంధించి, సదరు షెడ్యూలు స్థిరాస్థిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లెయిములు, తనఖాలు, అగ్రిమెంట్సు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నాటి నుండి (5) ఐదు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కాదు.

**SCHEDULE OF THE PROPERTY**

Mangulore Tiles & AC sheets roof house with open place bearing GP H.No. 5-52, situated at Enumamula Village, within the Gram Panchayath Board Enumamula Mandal Hanamkonda District, Warangal and within the Registration Dist., Warangal and Sub-Registrar Warangal Rural. The total area of the plot measuring to 118.00 Sq.Yards (or) 98.65 Sq.Mtrs., including M tiles Plinth area 276.00 Sq.Feets & AC Sheets roof Plinth area 197.50 Sq.Feets, Boundaries: East: 20'-0" CC Road, West: House of Kusuma Samba Murthy, North: House of Chindam Yadagiri, South: House of Chiluveru Yadagiri.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal. Cell: 9849365117

### 'సఖీ' సేవలపై అవగాహన

కాశీబుగ్గ, జూలై 22: మహిళల సమస్యలు, బాలికల సమస్యలు, సఖీ కేంద్రంలో బాధిత మహిళలకు అందించిన సేవలపై శనివారం కాశీబుగ్గ తిలక్‌రోడ్డులో మహిళలకు అవగాహన కల్పించారు. మహిళలకు వేధింపులు, ఇతర సమస్యలు ఉంటే వెంటనే సఖీ సెంటర్‌లో సంప్రదించాలన్నారు. మహిళా హెల్ప్‌లైన్ 181, 1098, 100, 0870-3571832 ఫోన్ నంబర్లకు సంప్రదించాలని సూచించారు. ఈ కేంద్రం 24 గంటలు అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్పీలు శ్రీలత, అంగన్‌వాడీ టీచర్, గ్రూప్ సభ్యులు, సఖీ సిబ్బంది, కేస్ వర్కర్ నిర్మల, సుధ పాల్గొన్నారు.




మహిళలకు అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

IN THE COURT OF THE HON'BLE IV METROPOLITAN MAGISTRATE INTEGRATED FAMILY COURTS, KALPATARU BUILDING, PURANI HAVELI AT HYDERABAD.
D.V.C.No. 255 of 2022

Between:-
Shameem Sultana ...Petitioner
And
Mohammed Ismail & 3 others. ...Respondents

To
1. Mohammed Ismail, S/o. Md.Yousuf, 2. Qayyumunnisa, W/o. Md.Yousuf, 3. Shahnaz Parveen, D/o. Md.Yousuf, 4. Asmathunnisa, D/o. Md.Yousuf. All R/o. H.No. 25-4-36, Rahmathnagar, Kazipet, Hanamkonda, Warangal-506 003.

Please take Notice that the Petitioner is filed Domestic Violence Case against you and others and you are arrayed as respondent No.1 to 4 respectively and the said case is posted on 23-08-2023 for your appearance, you No.1 to 4 may appear personally or through an Advocate at 10-30 a.m. otherwise you will set exparte.

//By Order of the Court//
**Sd/- Mohd.Habeebuddin**
**Mohd Manzoor Nayeem,** Advocates
No. 17-1-30/7/1, R.C Nagar, Edi Bazar, Santosh Nagar, Hyderabad-500 023, T.S.
Cell: 9849401547

# కూరగాయల వ్యాపారుల అభివృద్ధికి కృషి

- త్వరలోనే పక్కా భవనాలు నిర్మిస్తాం
- ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్
- లక్ష్మీపురం మోడల్ మార్కెట్ నిర్మాణ పనుల పరిశీలన

కాశీబుగ్గ, జూలై 22: వరంగల్‌తూర్పులోని లక్ష్మీపురం మోడల్ కూరగాయల మార్కెట్, పండ్ల మార్కెట్ వ్యాపారుల అభివృద్ధికి కృషి చేస్తానని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. శనివారం లక్ష్మీపురంలోని మోడల్ కూరగాయల మార్కెట్, పండ్ల మార్కెట్ నిర్మాణపనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపార వాణిజ్యాలు గొప్పగా ఉండాలనే మంచి సంకల్పంతో ఇక్కడ పండ్ల మార్కెట్ నిర్మించనున్నట్లు తెలిపారు. కూరగాయల మార్కెట్ వ్యాపారుల శ్రేయస్సు దృష్టిలో పెట్టుకుని పదెకరాలు కేటాయించినట్లు తెలిపారు. పక్కనే వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్ వస్తుందని ఇప్పుడున్న మార్కెట్‌ను మరింత అందంగా తీర్చిదిద్ది మార్కెట్ చుట్టూ ప్రహరీ ఏర్పాటుతో పాటు రెండు ద్వారాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కూరగాయలు, మాంసం కొనుగోలు చేయడానికి వచ్చిన వినియోగదారులు పూర్తిగా ఒకే చోట అన్ని కొనుగోలు చేసుకునేలా చూస్తామన్నారు. వ్యాపారులు బ్రహ్మాండంగా వ్యాపారం చేసుకునేలా పక్కా భవనాలు నిర్మించి, హెల్త్ పరంగా బ్యాక్టీరియాస్‌తో ఇబ్బంది పడకుండా ఇతర ఫుడ్ సేఫ్టీలు తీసుకొని మార్కెట్‌ను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఇదే మార్కెట్‌పై ఆధారపడినటువంటి యజమానులు, గుమస్తాలు, మహిళా కార్మికులు, వ్యాపారులకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. విశ్రాంతి భవనం, టాయిలెట్స్, ఏదైనా సమావేశం ఏర్పాటు చేసుకోవడానికి ఒక హాల్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే రీజినల్ మార్కెటింగ్‌శాఖ కార్యాలయాన్ని తొలగించి నూతన మార్కెట్, పోలీస్‌స్టేషన్, టీఎస్జీవోస్ బిల్డింగ్, ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్‌లో మంచి హోటల్ నిర్మాణం చేస్తున్నట్లు వివరించారు. మార్కెట్ చుట్టూ రోడ్డు ఏర్పాటు చేసి బయట వ్యాపారం కాకుండా మార్కెట్లో వ్యాపారం చేసుకునేలా చూస్తామన్నారు. గతంలో 33 లైసెన్స్‌లు ఉంటే తాను వ్యాపారులను పిలిచి 99 లైసెన్స్‌లు ఇచ్చిన చరిత్ర తనదేనన్నారు. దుకాణాల ముందు తాత్కాలికంగా వర్షాకాలం అయిపోయే వరకు తమ వ్యక్తిగతంగా రేకుల షెడ్డు ఏర్పాటు చేసుకోవడానికి అనుమతివ్వాలని వ్యాపారస్తులు కోరగా, మార్కెటింగ్ అధికారులతో మాట్లాడి వెసులబాటు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ డీ భాగ్యలక్ష్మి, కార్పొరేటర్లు డీ కుమారస్వామి, అనిల్, ప్రవీన్, మాజీ కార్పొరేటర్ రమేశ్, భాస్కర్, కార్యదర్శి వెంకటేశ్ రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



వ్యాపారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నరేందర్

**హెచ్చరిక ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజలకు మా క్లయింటు సురవరం గోపాల్‌రెడ్డి వల్దు రామిరెడ్డి, నివాసము: ఎల్కతుర్తి గ్రామము మరియు మండలం, హన్మకొండ జిల్లా గారి ఆదేశానుసారము తెలియ చేయునది ఏమనగా, మా క్లయింటు 6 గుంటల 70 పైసల గృహ నివేశన స్థలము సర్వే నెంబరు 600, ఎల్కతుర్తి గ్రామములో యున్న భూమిని సర్వ సంపూర్ణ యాజమానిగా, వారసత్వముగా వచ్చిన పై తెల్పిన భూమిని అనుభవిస్తూ యుండిరి. ఈ మధ్య కాలములో మా క్లయింటు పాలివాడు అయిన గోలి రంజిత్ కుమార్ వల్దు శ్యామ్ సుందర్ రెడ్డి అతని భార్య యెల్లు ఇందుశ్రీ పేర మీద తప్పుడుగా రిజిష్టర్ గిఫ్ట్ డీడ్ Doct. No. 1107/2023, 968 చ.గజములకు చేసి నాలా ప్రోసిడింగ్స్ సృష్టించి మా క్లయింటు పై తెల్పిన భూమి యొక్క హద్దులు వ్రాసి ఇప్పుడు పై తెల్పిన గిఫ్ట్ డీడ్‌ను చూపించి ఇతరులను మభ్య పెట్టి మా క్లయింటు పై తెల్పిన భూమిని తప్పుడు కాగితముల ఆధారములతో అమ్మ చూపుటకు ప్రయత్నిస్తున్నారని రూఢిగా తెలియవచ్చినది. కావున సదరు పై తెల్పిన ప్లాటుపై ఏ విధమైన క్రయ విక్రయములు చేయకూడదనియు ప్రకటనకు విరుద్ధముగా ఏమైనా లావాదేవీలు జరిపినచో చట్టబద్ధత యుండదనియు, తదుపరి మా క్లయింటు తీసుకొనబోవు సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురనియు హెచ్చరించడమైనది.

Sd/- **K.NARSIMHA RAO,** B.A., L.L.M., I.R.P.M.,
**K.INDIRA.N. RAO,** M.A., L.L.M.,
Advocates, Subedari, Hanamkonda.
Cell: 9849138909.

# వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

**డిప్యూటీ డీఎంహెచ్‌వో ప్రకాశ్**

నల్లబెల్లి, జూలై 22 : సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో ప్రకాశ్ అన్నారు. మండలంలోని మేడెపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని శనివారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు మలేరియా, డెంగీ లాంటి వ్యాధుల భారిన పడే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు వహించడంతో పాటు పరిసరాల శుభ్రత, వ్యక్తిగత శుభ్రతను పాటించాల్సినవసరం ఉందన్నారు. అంతే గాక గ్రామపంచాయతీ పాలకులు ప్రతి వీధిలో క్లోరినేషన్ పనులు చేపట్టాలని సూచించారు. అలాగే మండల వైద్యాధికారులు ప్రతి గ్రామంలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలన్నారు. గర్భిణులు, పిల్లలకు వ్యాధి నిరోదక టీకాలు అందజేయాలన్నారు. విధులపై అలసత్వం వహిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు. డీఎంహెచ్‌వో వెంట వైద్యాధికారులు శశికుమార్, నగేశ్, నవీన్ పాల్గొన్నారు.



ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలిస్తున్న ప్రకాశ్

**SVS GROUP OF INSTITUTIONS**
[ NON - MINORITY INSTITUTION ]
BHEEMARAM - 506 015, HANAMKONDA (Dist)
(Approve by AICTE New Delhi & Affiliated to JNTUH)
Phone Nos : 9391949237, 9908846622, 9849509036

**TSICET (MBA)2023-24**
**MBA CATEGORY- B ADMISSIONS**
TUITION FEES: 45,000/-

Applications are invited from the eligible candidates, who have not yet taken admission into MBA Seats, will be filled as per the Guidelines given by the Secretary, TSCHE. Application Forms & other details can be obtained, from the college/ website. Filled in application form along with copies of relevant certificates, documents etc. shall be submitted on or before **25-08-2023** at college office by **2pm** with **Application fee of Rs. 500/-.**

Date: 23-07-2023 Sd/- SECRETARY